మంగళవారం

14-01-2025

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 548 పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD


మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..


Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com







## జడ్-మోడ్ టన్నెల్

# ప్రారంభించిన మోడీ

- శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతంలో 6.5 కిలోమీటర్ల పొడవు ఉన్న సొరంగం



2 లో

## కొత్త రేషన్ కార్డులకు

# మార్గదర్శకాలు విడుదల

- తెలంగాణ ప్రభుత్వం ప్రకటన
- ఈ నెల 26 నుంచి కొత్త ఆహార భద్రత కార్డులు



**ముందడుగు తెలంగాణ**

తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల మంజూరుకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ-ఆహార భద్రత (రేషన్) కార్డులు జారీ కానున్నాయి. దీంతో దీర్ఘకాలంగా వివరాలు 2 లో...

## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

# అరెస్ట్..

- అదుపులోకి తీసుకున్న పోలీసులు



3 లో

## థాయ్‌లాండ్‌లో

# క్యాసినోకు చట్టబద్ధత

- బిల్లుకు థాయ్‌లాండ్ కేబినెట్ ఆమోదం..



3 లో

## భట్టి వ్యాఖ్యలపై

# బహిరంగ చర్చకు సిద్ధం

మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రకటన



3 లో

## అట్టహాసంగా ప్రారంభమైన

# మహాకుంభమేళా

- ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు
- ఉదయం 7.30 గంటలకే 35 లక్షల మంది స్నానాలు
- కుంభమేళాపై ఎక్స్ వేదికగా స్పందించిన మోడీ



2 లో

## విజయవాడ, కృష్ణా జిల్లాలో

# జోరుగా కోడిపందేలు

- వేడుకగా సాగుతున్న సంక్రాంతి సంబరాలు
- పందేలను వీక్షించేందుకు గ్యాలరీలు ఏర్పాటు



2 లో

ముందడుగు
మంగళవారం
14-01-2025
హైదరాబాద్

## జడ్-మోడ్ టన్నెల్
# ప్రారంభించిన మోడీ



ముందడుగు జమ్మూకశ్మీర్

జమ్మూకశ్మీర్ గాందర్‌బల్ జిల్లాలో నిర్మించిన జడ్-మోడ్ సొరంగాన్ని ప్రధాని నేడు ప్రారంభించారు. అనంతరం టన్నెల్ లోపలికి వెళ్లి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై సోన్‌మార్గ్ ప్రాంతంలో రూ.2,700 కోట్లతో దీన్ని నిర్మించారు. కొండచరియలు, మంచు కారణంగా రాకపోకలకు సమస్యగా మారడంతో ఇక్కడ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టారు. ఇది సముద్రమట్టానికి 8,650 అడుగుల ఎత్తులో ఉంది. 6.5 కిలోమీటర్ల పొడవుండే ఈ సొరంగంతో ఏడాదిలో ఏ సీజన్‌లోనైనా లద్దాఖ్‌ను రహదారి మార్గం ద్వారా చేరుకోవడానికి వీలవుతుంది. 2015లో ప్రారంభమైన నిర్మాణ పనులు గతేడాది పూర్తయ్యాయి. దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యటకుల రాక కూడా పెరగనుంది.

## అట్టహాసంగా ప్రారంభమైన
# మహాకుంభమేళా

ముందడుగు ఉత్తరప్రదేశ్

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళా ఘనంగా ఆరంభమైంది.గంగా, యమునా, సరస్వతీ నదుల సంగమ ప్రదేశం ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్య పౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజామునుంచే లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకొని పవిత్ర స్నానాలు చేస్తున్నారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉదయం 7.30 గంటల వరకే దాదాపు 35 లక్షల మంది ఇక్కడ పవిత్ర స్నానాలు ఆచరించారని ప్రయాగ్‌రాజ్ అధికారులు వెల్లడించారు.45 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాల నుంచి కోట్ల మంది భక్తులు, పర్యటకులు రానున్నారు. మొత్తం 35 కోట్ల మంది వస్తారని యూపీ ప్రభుత్వం అంచనా వేస్తోంది. దీంతో భక్తులకు మెరుగైన సౌకర్యాలతో పాటు భద్రత కల్పించేందుకు రాష్ట్రప్రభుత్వం అన్నిఏర్పాట్లు చేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీసుస్టేషన్‌ను ఏర్పాటుచేశారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ చేస్తున్నారు.కుంభమేళా ప్రారంభంపై ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఎక్స్ వేదికగా స్పందించారు. భారతీయ విలువలు, సంస్కృతిని గౌరవించే కోట్లాది మందికి ఇది చాలా ప్రత్యేకమైన రోజు. ప్రయాగ్‌రాజ్‌లో మహా కుంభమేళా ప్రారంభమైంది. విశ్వాసం, భక్తి, సంప్రదాయాల సంగమంతో ఎంతో మందిని ఒకచోట చేర్చింది. మన దేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుంది. పవిత్ర స్నానాలు ఆచరించి, భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉంది" అని మోదీ రాసుకొచ్చారు.

## విజయవాడ, కృష్ణా జిల్లాలో
# జోరుగా కోడిపందేలు

ముందడుగు విజయవాడ

ఏపీలో సంక్రాంతి సంబరాలు వేడుకగా జరుగుతున్నాయి. విజయవాడ, కృష్ణా జిల్లాలో పెద్ద ఎత్తున కోడి పందేల బరులు వెలిశాయి. విజయవాడ నగర శివారులోని రామవరప్పాడు, నున్న, గన్నవరం, అంపాపురం తదితర ప్రాంతాల్లో బరులు ఏర్పాటు చేశారు. కోడి పందేలు రూ.లక్షల్లో జరుగుతున్నాయి. బరుల్లో పందేల గురించి బహిరంగంగానే ప్రకటనలు చేస్తున్నారు. పందెం రాయుళ్లు కత్తులు కట్టి కోడి



పుంజులను బరిలోకి వదులుతున్నారు. నగదు తీసుకురాని వారి కోసం బరుల నిర్వాహకులు స్పాట్ క్యాష్ సౌలభ్యం ఏర్పాటు చేశారు. పందేలను వీక్షించేందుకు గ్యాలరీలు సైతం ఏర్పాటు చేశారు.

## కొత్త రేషన్ కార్డులకు
# మార్గదర్శకాలు విడుదల

(మొదటి పేజీతరువాయి)

అపరిష్కృతంగా ఉన్న వినతుల పరిష్కారం దిశగా సర్కారు ముందడుగు వేసినట్లయింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫారసులకు అనుగుణంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగనుంది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించిన తర్వాత కుల గణన సర్వే ఆధారంగా రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్, జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన నిమిత్తం పంపిస్తారు.

మండల స్థాయిలో ఎంపీడీవో, యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా వ్యవహరిస్తారు. ముసాయిదా జాబితాను గ్రామసభ, వార్డులో ప్రదర్శించి, చదివి వినిపించి చర్చించిన తర్వాత ఆమోదం లభించనుంది. ఆహార భద్రత కార్డుల్లో సభ్యుల చేర్పులు, మార్పులు జరగనున్నాయి. అర్హత కలిగిన కుటుంబాలకు ఈ నెల 26 నుంచి పౌరసరఫరాల శాఖ కొత్త ఆహార భద్రత కార్డులు జారీ చేయనుంది.

ముందడుగు
మంగళవారం
14-01-2025
హైదరాబాద్

## భట్టి వ్యాఖ్యలపై
# బహిరంగ చర్చకు సిద్ధం

ముందడుగు హైదరాబాద్

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా ప్రచారం చేసుకొంటూ కాంగ్రెస్ రైతులను దగా చేస్తోందని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. మాట తప్పినందుకు సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రైతులందరూ కలిసి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం మెడలు వంచి రావాల్సిన పథకాలు సాధిద్దామని అన్నారు. ఎకరంలోపు భూమి ఉంటే వారిని కూలీలుగా గుర్తించి రూ.12 వేలు ఇవ్వాలన్నారు. భట్టి విక్రమార్క గోబెల్స్‌ను మించిపోతున్నారని ధ్వజమెత్తారు. భారాస హయాంలో ఒక్క ప్రాజెక్టు పూర్తి కాలేదని దుష్ప్రచారం చేస్తున్నారని చెప్పారు.

## థాయ్‌లాండ్‌లో
# క్యాసినోకు చట్టబద్ధత

ముందడుగు జాతీయం



థాయ్‌లాండ్ ప్రభుత్వం క్యాసినో, గ్యాంబ్లింగ్‌కు సంబంధించి ప్రతిపాదిత బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే థీమ్, వాటర్ పార్కులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ వంటి టూరిజం కాంప్లెక్సుల్లో క్యాసినోల ఏర్పాటుకు అనుమతికి వీలుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లు వివాదాస్పదమైనప్పటికీ.. పర్యటకానికి మరింత ఊతమివ్వడంతోపాటు ఉద్యోగాల కల్పన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రభుత్వం వెల్లడించింది.

థాయ్‌లాండ్‌లో ప్రభుత్వం నిర్వహించే గుర్రపు పందేలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ, అక్రమ బెట్టింగ్ మాత్రం దేశ వ్యాప్తంగా భారీ స్థాయిలో కొనసాగుతుంది. ఇటువంటి అక్రమ జూదం సమస్యను పరిష్కరించడంతోపాటు ఆదాయాన్ని పెంచడం, థాయ్‌లాండ్‌లో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యాలతో తాజా నిర్ణయం తీసుకున్నామని ప్రధాని మంత్రి పేటోంగ్టార్న్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం.. 20ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి క్యాసినోలకు అనుమతి ఉండదు. విదేశీయులకు ఉచిత ప్రవేశం. కాగా థాయ్ పౌరులు మాత్రం రూ.148 డాలర్ల ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

## ప్రపంచంలోనే అతిపెద్ద
# ఆధ్యాత్మిక కార్యక్రమం

### తొలిరోజే 60 లక్షల మంది పుణ్యస్నానాలు

ముందడుగు ఉత్తరప్రదేశ్

ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమం 'మహా కుంభమేళా' కు లక్షలాది మంది తరలివస్తున్నారు. తొలిరోజు ఉదయానికే దాదాపు 60 లక్షల మంది భక్తులు త్రివేణీ సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. ఇలా 45రోజుల పాటు సాగే ఈ మేళా ద్వారా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు రూ.2 లక్షల కోట్ల మేర ఆదాయం సమకూరనుందని వ్యాపార వర్గాలు అంచనా వేస్తున్నాయి. మహాకుంభ మేళా వల్ల వాణిజ్యం, ఆర్థిక కార్యకలాపాలు భారీ స్థాయిలో జరుగు తాయి. ఒక్కో వ్యక్తి సగటున రూ.5వేలు ఖర్చు పెట్టినా.. మొత్తం రూ.2లక్షల కోట్లు అవుతుంది. హోటళ్లు, గెస్ట్‌హౌస్‌లు, తాత్కా లిక నివాస ప్రాంతాలు, ఆహారం, వస్తువులు, ఆరోగ్య సంరక్షణతో పాటు ఇతర సేవలు వంటివి ఈ ఖర్చులో ఉంటాయి" అని కాన్ఫెడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ జనరల్ సెక్రటరీ ప్రవీణ్ ఖాండేవాల్ పేర్కొన్నారు.స్థానిక హోటళ్లు, గెస్ట్ హౌస్‌లు, తాత్కాలిక లాడ్జీల ద్వారానే రూ.40వేల కోట్ల ఆదాయం సమకూరే అవకాశం ఉందని అంచనా. ప్యాకేజీ ఫుడ్, నీరు, బిస్కెట్లు, జ్యూస్‌లు, భోజనం వంటితో రూ.20వేల కోట్ల వ్యాపారం జరగనుంది. నూనె, దీపాలు, గంగా నీరు, దేవతా విగ్రహాలు, ధూపం వంటి పూజాసామగ్రి, ఆధ్యాత్మిక పుస్తకాలు వంటి వాటితో మరో రూ.20వేల కోట్ల లావాదేవీలు జరగనున్నాయి.



## ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి
# అరెస్ట్..

ముందడుగు హైదరాబాద్

బిఆర్ఎస్ హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిని కరీంనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హైదరాబాద్ జూబ్లీ హిల్స్‌లో ఓ న్యూస్ ఛానల్ నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్తుండగా 35 మంది పోలీసులు వచ్చి అదుపులోకి తీసుకున్నారు.

కౌశిక్‌రెడ్డిని హైదరాబాద్ నుంచి కరీంనగర్ తీసుకెళ్లనున్నారు. ఆదివారం కరీంనగర్ కలెక్టరేట్‌లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్‌కార్డుల జారీ సన్నద్ధతపై నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్ సంజయ్ మాట్లాడే సమయంలో.. ఆయన పక్కనే కూర్చున్న కౌశిక్‌రెడ్డి లేచి అభ్యంతరం తెలిపారు. 'ఈయనకు మైకు ఇవ్వొద్దు.. నువ్వు ఏ పార్టీవయా..?' అంటూ వేలెత్తి చూపిస్తూ మాటల దాడికి దిగారు. దీంతో డాక్టర్ సంజయ్ 'నీకేం సంబంధం.. నాది కాంగ్రెస్ పార్టీ.. నువ్వుకూర్చో' అన్నారు. ఈ క్రమంలో వాగ్వాదం పెరిగింది.

ముందడుగు
మంగళవారం
14-01-2025
హైదరాబాద్

### నలుగురు పిల్లల్ని కంటే

# రూ.లక్ష నజరానా

మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు ప్రకటన



**ముందడుగు మధ్యప్రదేశ్**

మధ్యప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పరశురామ్ కల్యాణ్ బోర్డు ఓ ప్రకటన చేసింది. తమ కమ్యూనిటీని పెంచుకునేందుకు ఎక్కువ మంది సంతానాన్ని కనాలని పిలుపునిచ్చింది. నలుగురు పిల్లలను కనే బ్రాహ్మణ దంపతులకు రూ.లక్ష నజరానా ఇస్తామని ప్రకటించింది.

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పరశురామ్ కల్యాణ్ బోర్డు అధ్యక్షుడు పండిత్ విష్ణు రాజోరియా ఈ ప్రకటన చేశారు. "మనం మన కుటుంబాలపై దృష్టి పెట్టడం మానేశాం. ఈ మధ్య యువత ఒక బిడ్డను కని ఆగిపోతున్నారు. ఇది చాలా సమస్యాత్మకంగా మారుతోంది. భవిష్యత్ తరాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. అందుకే కనీసం నలుగురు సంతానం ఉండాలని కోరుతున్నా" అని రాజోరియా తెలిపారు.

### ఈవీలలో ఎంజి విండ్సర్‌కు

# గ్రీన్ కార్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం

**హైదరాబాద్**

భారతదేశపు మొదటి ఇంటిలిజెంట్ సియువి, ఎంజి విండ్సర్ కు జనవరి 10,2025న న్యూఢిల్లీలో ఏరోసిటీలో జరిగిన ఇండియన్ కార్ ఆఫ్ ద ఇయర్ కార్యక్రమంలో ప్రతిష్టాత్మకమైన గ్రీన్‌కార్ పురస్కరాం లభించిందని జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా గర్వంగా ప్రకటిస్తోంది. భారతదేశపు అత్యంత ప్రతిష్టాత్మకమైన ఆటోమోటివ్ ప్రశంశగా భావించబడింది మరియు ఇండియన్ ఆటోమోటివ్ పరిశ్రమలో తరచుగా ' ఆస్కార్' గా సూచించబడింది.




ఈ విజయం గురించి మాట్లాడుతూ, రాజీవ్ ఛాబా, సిఇఓ ఎమరైటిస్, జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా, ఇలా అన్నారు, "ఎంజి విండ్సర్ సరైన ధర మరియు ప్యాకేజింగ్ తో సరైన సమయంలో వచ్చిన సరైన ఉత్పత్తి. ఇది శ్రేణిలో ఖచ్చితంగా సంచలనం, ఈవీల గురించి వినియోగదారుల అభిప్రాయాలను పునర్నిర్వచించింది. విడుదలైన నాటి నుండి దీని శక్తివంతమైన సేల్స్ వేగం వినియోగదారుల అభివృద్ధి చెందుతున్న ప్రాధాన్యతను తెలియచేస్తోంది.

# తెలంగాణలో రవాణాశాఖ తనిఖీలు..

ప్రైవేటు ట్రావెల్స్‌పై 300 కేసులు




**ముందడుగు తెలంగాణ**

తెలంగాణ రవాణాశాఖ సంక్రాంతి నేపథ్యం లో నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న ప్రైవేటు ట్రావెల్స్‌పై కొరడా ఝుళిపించింది. గత నాలుగు రోజులుగా రవాణాశాఖ తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్, రంగా రెడ్డి, నల్గొండ, నిజామాబాద్, మహబూబ్ నగర్ తదితర ప్రాంతాల్లో 12 ప్రత్యేక బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేపట్టింది. హైదరాబాద్ నగరంలోని ఎల్బీ నగర్, ఆరాంఘర్ వద్ద తనిఖీల సందర్భంగా నిబం ధనలకు విరుద్ధంగా తిరుగుతోన్న ప్రైవేట్ ట్రావెల్స్‌పై 300లకు పైగా కేసులు నమోదు చేసినట్లు రవాణాశాఖ ఎన్‌ఫోర్స్ మెంట్ జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ చంద్ర శేఖర్ గౌడ్ తెలిపారు. తనిఖీలు నిరంతరం కొనసాగు తూనే ఉంటా యని స్పష్టం చేశారు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ యజమానులు ఇష్టారాజ్యంగా ప్రయాణికుల నుంచి ఛార్జీలు వసూలు చేస్తు న్నట్లు తమకు ఫిర్యాదులు వస్తున్నాయని.. ఆ నేపథ్యంలో విస్తృత తనిఖీలు చేపట్టామ న్నారు. వీటితో పాటు నిబంధనలకు విరు ద్ధంగా ఉన్న వాహనాలపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

### తెలంగాణలో తమ కార్యకలాపాలను

# విస్తరించిన ప్యూర్ ఈవీ

**హైదరాబాద్**

భారతదేశంలోని ప్రముఖ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన తయారీదారులలో ఒకటైన ప్యూర్ ఈవీ, ఈరోజు తెలంగాణలోని ఖమ్మం జిల్లా మధిరలో కొత్త షోరూమ్ ను ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన ఈ షోరూమ్ , సర్వీస్ సెంటర్ 2000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ప్యూర్ ఈవీ సహ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ రోహిత్ వదేరా ఈ విస్తరణ గురించి తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, "ఆవిష్కరణ మరియు పర్యావరణ పరిరక్షణ పట్ల పూర్తి నిబద్ధతతో నడిచే ప్యూర్ ఈవీ తెలంగాణలోని ఖమ్మంలో కొత్త షోరూమ్‌ను ప్రారంభించడం పట్ల సంతోషం గా ఉంది. ఈ విస్తరణ, ఈ ప్రాంతంలోని ప్రతి ఒక్కరికీ ఎలక్ట్రిక్ మొబిలిటీని అందుబాటులోకి తీసుకురావాలనే మా లక్ష్యం ను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అనుమతిస్తుంది. కస్టమర్‌లు ఇప్పుడు సుస్థిరత మరియు అత్యాధునిక సాంకేతికతను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన మా అధిక-పనితీరు గల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల శ్రేణిని సౌకర్యవంతంగా అన్వేషించవచ్చు" అని అన్నారు.

